WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 334 గురువారం 16 -4-2026 | పేజీలు : 4 | వెల : 5-00

# చట్టం చట్రంలో చిక్కుకున్న ఖాకీ క్రూరత్వం




- ఆపరేషన్ అయిన వ్యక్తిపై ఎస్ఐ ప్రతాపం
- లాఠీ కి లొంగని మానవత్వం చట్టాన్ని కాల రాసిన ఎస్సై సాయి కిషోర్ రెడ్డి
- ప్రాణాలు తీసే అధికారం మీకు ఎవరిచ్చారు, ఆపరేషన్ కుట్లు ఊడిపోతాయని వేడుకున్న కరగని ఎస్ఐ మనసు
- పోలీస్ స్టేషన్ ముట్టడి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన బాధితులు
- చట్టం మీ చుట్టమా?, పేకాట ఆడటం తప్పే కావచ్చు కానీ కొట్టే హక్కు పోలీసులకు ఉందా?
- ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్
- చట్టాన్ని రక్షించాల్సిన వారే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సామాన్యుడి గతి ఏమిటి?




నవతరం ప్రతినిధి: ఖమ్మం భద్రాద్రి జిల్లా

చట్టాన్ని కాపాడాల్సిన చేతులే లాఠీలకు పనిచెప్పాయి. పౌరులకు రక్షణగా నిలవాల్సిన ఖాకీలు.. కనికరం లేని కసాయిల్లా మారారు. పేకాట ఆడటం తప్పే కావచ్చు, కానీ శిక్షించాల్సిన న్యాయస్థానాల పనిని తామే చేస్తామన్నట్టుగా వ్యవహరించడం ఇప్పుడు పెను దుమారాన్ని రేపుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట పోలీస్ స్టేషన్ సాక్షిగా సామాన్యుడిపై జరిగిన దాడి, దానికి వ్యతిరేకంగా సాగిన దళితుల నిరసన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

దురదపాడు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. చట్టప్రకారం కేసు నమోదు చేయాల్సింది పోయి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తన ప్రతాపాన్ని చూపారు. బాధితుల్లో ఒకరు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తి అని తెలిసి కూడా, కనీస మానవత్వం చూపకుండా కొట్టడం గమనార్హం.

"సార్.. ఆపరేషన్ అయ్యింది, కుట్లు ఊడిపోతాయి సార్.. కొట్టకండి" అని కాళ్లు పట్టుకుని వేడుకున్నా కరగని ఎస్సై మనసు, ఖాకీ దుస్తుల వెనుక ఉన్న క్రూరత్వాన్ని బయటపెట్టింది. అక్కడి ప్రత్యక్ష సాక్షులు ఈ విషయాన్ని తెలిపారు.

**అసలు పోలీసులకు కొట్టే హక్కు ఉందా?**

భారత రాజ్యాంగం మరియు శిక్షాస్మృతి ప్రకారం, నిందితులను విచారించే అధికారం మాత్రమే పోలీసులకు ఉంటుంది. నిందితుడు నేరం చేశాడని తేల్చాల్సింది న్యాయస్థానం.

చట్టం ఏం చెప్తోంది?: సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, కస్టడీలో ఉన్న వ్యక్తిపై శారీరక దాడి చేయడం చట్టవిరుద్ధం.

మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని కొట్టడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది.

తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ, ప్రాణాలు పోయేలా కొట్టే అధికారం ఏ అధికారికి లేదు. ఇది విచక్షణ కోల్పోయిన అధికారంలా ఉంది. ఈ దుర్ఘటనపై దళిత బాధితులు ఆగ్రహంతో రగిలిపోయారు. ఆత్మహత్యాయత్నం చేశారు.



అవమానాన్ని, అన్యాయాన్ని భరించలేక బాధితుడి కుటుంబ సభ్యులు మరియు దళితులు సుమారు 80 మందికి పైగా పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. న్యాయం జరగని చోట చావే శరణ్యమని భావించి పెట్రోల్ పోసుకుని సజీవ దహనానికి ప్రయత్నించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అదృష్టవశాత్తూ సిబ్బంది అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది కానీ, సామాన్యుడికి వ్యవస్థపై ఎంతటి అసహనం ఉందో ఈ ఘటన నిరూపించింది.తక్షణ చర్యలు అవసరం.




డీఎస్పీ సతీష్ కుమార్ జోక్యంతో బాధితులు శాంతించినప్పటికీ, కేవలం హామీలతోనే సరిపెట్టకూడదు. బాధ్యుడైన ఎస్సైపై శాఖాపరమైన చర్యలతో పాటు, చట్టపరమైన విచారణ జరగాలి. రక్షక భటులు భక్షకులుగా మారితే సమాజం ఏమైపోతుందన్న ప్రశ్న ఇప్పుడు సామాన్యుడి మదిలో మెదులుతోంది .నేరం చేసిన వారు శిక్షార్హులే, కానీ ఆ శిక్ష చట్టబద్ధంగా ఉండాలి తప్ప అమానవీయంగా కాదు. అధికారం చేతిలో ఉందని అణగారిన వర్గాలపై జులుం ప్రదర్శిస్తే, అది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు.

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

**ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత**



వికారాబాద్,నవతరం

వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని

మిగతా 2లో

## పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి



- తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయడం నా అదృష్టం
- కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరంగా పాటుపడతా
- చంద్రగిరి నా జీవితంలో టర్నింగ్ పాయింట్
- మంత్రి లోకేశ్ వెల్లడి

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం
మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మం
రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం
లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు
మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



హైదరాబాద్,నవతరం

తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సవర్పిం చారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## మత్స్యకారుల హక్కుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ కు లేదు

- వేట నిషేధ భృతి రూ.10 వేలు నుంచి రూ.20 వేలకి పెంపు
- డీజిల్ సబ్సిడీ, పింఛన్ పెంపుతో మత్స్యకారుల ఆర్థిక భద్రత బలోపేతం
- పెండింగ్ క్లెయిమ్స్ క్లియర్ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



వివరాలు 2లో

